17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

06 శనివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


## సమతావాదికి మమతల నీరాజనాలు

### డా. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభలో కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడపకలెక్టరేట్, మేజర్న్యూస్:: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూజగ్జీవన్‌రామ్ అని.. ఆయనకు దేశం యావత్తు మమతల నీరాజనాలు అర్పిస్తోం దని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు కొనియాడారు శుక్రవారం కాలెక్టరేట్ లోని స్పందన హాలులో సమతావాది, మానవతావాది, సుపరి పాలనా ధ్యక్షులు డా. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన ఎన్నికల మోడల్ కోడ్ నిబంధనల మేరకు ఘనంగా జరిగాయి.

మిగతా 2 లో

## సుగవాసి సుడిగాలి పర్యటన

-వరుసగా కూటమి నాయకులతో భేటీ
-మైనారిటీలతో మమేకం
-నియోజవర్గంలో పావులు కలుపుతున్న నాయకులు
-రాజంపేటలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్న సుబ్రమణ్యం



అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్న్యూస్: రాజంపేట టిడిపి అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. గురువారం రాజంపేటలో కార్యాలయాన్ని ప్రారం భించిన ఆయన వెంటనే ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. శుక్రవారం నాడు కూటమి లో భాగమైన జనసేన బిజెపి నాయకులను కలుస్తూ కలిసి ముందు కెళుతూ విజయం సాధించేలా వ్యూహాలు రచిస్తున్నారు. సుఖవాసి బాల సుబ్ర మణ్యం తో పాటు ఆయన సోదరుడు సుగవాసి ప్రసాద్ బాబు కూడా అనేక మంది నాయకులను కలుస్తూ బాలసుబ్రమణ్యం కు మద్దతు ఇవ్వాలని, రాజం పేట నా అభివృద్ధి పథంలో నలుపుతామని తెలియ జేస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలోని రాజంపేట పట్టణం, నందలూరు, సిద్దవటం, ఒంటిమిట్ట, సుండుపల్లి, వీరపల్లి నాయకులను కలుస్తూ ఎన్నికలలో ఎలా ముందుకు వెళ్లాలో సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే సితవటం మండలంలో ముస్లిం సోదరుల కుటుంబాలకు ఇఫ్తార్ విందులు, రాజంపేటలో మైనార్టీలతో మమేకమౌతూ ముందుకు వెళ్తున్నారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా గతంలో ఎంపీగా, రాయచోటి ఎమ్మెల్యేగా నా తండ్రి సుగవాసి పాలకొండ రాయుడు చేసిన పనులను పరిచయాలను

మిగతా 2 లో

## ధర్మం వైపు నిలబడ్డా

# ఆశీర్వదించండి

- ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా విజయజ్యోతిని గెలిపించండి
- హంతకులు మళ్ళీ చట్ట సభలకు పోకూడదు
- ధర్మం కావాలా అధర్మం కావాలా
- జగన్ బిజెపికి బానిస
- బద్వేల్‌నియోజకవర్గంలో షర్మిలకు బ్రహ్మరథం
- బద్వేల్ నియోజకవర్గంలో వైయస్ షర్మిల రెడ్డి ఎన్నికల ప్రచారం





2 లో

# కలిసి పనిచేద్దాం

- వైసిపిని సాగనపంపుదాం
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమిదే విజయం
- వైసిపి ఎత్తులను చిత్తుచేద్దాం
- ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయండి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్
- మదనపల్లిలో భాజపా రాజంపేట పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం



3 లో

## బడుగు బలహీనవర్గాల అభివృద్దే మా ధ్యేయం



5 లో

# ధర్మం వైపు నిలబడ్డా ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి

బద్వేల్,మేజర్ న్యూస్: ధర్మం వైపు నిలబడి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న తనను ఎంపీగా, విజయ జ్యోతి నీ ఎమ్మెల్యే గా ఆశీర్వదించాలని పి సి సి అధ్యక్షురాలు వై యస్ షర్మిల రెడ్డి బద్వేల్ నియోజకవర్గ ప్రజలను కోరారు.శు క్రవారం బద్వేల్ నియోజకవర్గం కాసినాయన మండలం లోని అమగంపల్లె నుంచి ఆమె ఎన్నికల ప్రచారం ఆమె ప్రారంభించారు. కాశినాయన మండలం అమగం పల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అమగంపల్లె, ఇటుకల పాడు, సావిశెట్టి పల్లె. వరికుంట్ల. నరసాపురంలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ అంటే కాంగ్రెస్ మనిషి అని, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, ఇప్పుడు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నా బిజెపికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని, ప్రత్యేక హెూదా లేదు, కడప స్టీల్ లేదు, ఇవాళ వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీగా పోటీ చేస్తుందని, జగన్ బాబాయిని చంపిన హంతకుడికి మళ్లీ టికెట్టు ఇచ్చారంటే హంతకులను కాపాడుతున్నారని ,ఇది దురదృష్టం దుర్మార్గం అని, అంతకులు మళ్లీ ఎంపీగా గెలిస్తే న్యాయం ఎక్కడ జరుగుతుందని, మేము న్యాయం కోసం పోరాడు తున్నాము, ధర్మం వైపు నిలబడుతున్నాను, ఇక మీరు ఎవరి వైపు ఉంటారో తేల్చుకునే సమయం వచ్చిందని, న్యాయం కావాలా,అన్యాయం కావాలా అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందువల్లనే కడప ఎంపీగా నేను, బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయ జ్యోతి ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కేంద్రమంత్రి పిల్లి కృపారాణి. కడప జిల్లా ప్రచారంలో భాగంగా కిల్లి కృపారాణి కి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు.కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వైయస్ అంటే వైయస్ షర్మిల మాత్రమే: వైఎస్ సునీతా రెడ్డి

వైఎస్సార్ అంటే వైఎస్ షర్మిల మాత్రమే అని,తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజల వైపు,ధర్మం వైపు నిలబడే వారే వైయస్ వారసులు అవుతారని ఆమె తెలిపారు. వైఎస్ షర్మిలను ఎంపీ గా దీవించాలని,వివేకా ను చంపిన వాళ్లకు ,షర్మిల కు మద్య పోటీ జరుగుతుందని,నాన్న చివరి కోరిక షర్మిలను ఎంపీ చేయాలని, వివేకా చివరి కోరికను నెరవేర్చాలని, వైఎస్సార్ పోలికలు షర్మిల లో ఉన్నాయని,అవినాష్ రెడ్డిని ఓడించాలని ఆమె ప్రజలను కోరారు..

### జగన్ దగ్గర కష్ట పడే వారికి విలువ లేదు: కిల్లి కృపారాణి

జగన్ కోసం ఎంతో కష్టపడ్డనని,ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానని, ఇలాంటి నన్ను జగన్ పక్కన పెట్టారని,కష్టపడ్డ నాకు గుర్తింపు లేదని,మాకు వైఎస్సార్ దేవుడు అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,వైఎస్సార్ ను వైఎస్ షర్మిల లో చూస్తున్నాం అని, షర్మిలమ్మ న్యాయకత్వం లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందని,జగన్ ఒక నియంత అని, ఈ నియంత ను గద్దె దించాలి అని,షర్మిలమ్మ కి కడప ఎంపీగా ఇక్కడ ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.

### ఆశీర్వదించండి,అండగా ఉంటాం:విజయ జ్యోతి

బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి గా నన్ను,కడప ఎంపీ గా షర్మిలను ఆదరిస్తే అండగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కి పాటుపడతాం అని బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి విజయ జ్యోతి తెలియజేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల తో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. వైయస్ కుటుంబం అంటే ప్రజలలో నమ్మకం ఉందని, వైయస్ అంటే ధర్మమని, ఆ ధర్మం వైపు నిలబడిన వారే వైఎస్ఆర్ వారసులు అని, బద్వేల్ నియోజకవర్గం కు వైఎస్ఆర్ కు ప్రత్యేక అనుబంధం ఉందని,అందుకే షర్మిల ఇక్కడ నుండే ప్రచారం ప్రారంభించారని, ఆశీర్వదిస్తే వైఎస్ఆర్ పాలనను తిరిగి తెస్తామని ఆమె తెలిపారు.

## తండ్రి కోసం తనయుడు ఇంటింటా ప్రచారం

### కూటమి అభ్యర్థిని బొజ్జ రోషన్న ను గెలిపించండి.



కలసపాడు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం లో బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థి నీ అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న తనయుడు కార్తీక్ ఆధ్వర్యంలో శు క్రవారం భారీ ఎత్తున బిజెపి, టిడిపి, జనసేన, సమూహంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను పరిచయం చేసు కుంటూ ఈసారి ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాధనకారిరంతు, తెలుగు యువత మండల అధ్యక్షుడు దుగ్గిరెడ్డి. మాజీ టిడిపి సర్పంచులు పట్టాభి రెడ్డి రోసి రెడ్డి భద్రయ్య మల్లికార్జున రెడ్డి జనసేన నాయకుడు ఈశ్వర్ రెడ్డి టిడిపి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సత్యం ఓ తిమోతి తమలపల్లె నారాయణరెడ్డి మండల టిడిపి నాయకులు పలు వురు మండల స్థాయి నాయకులు కలసపాడు మండలం లోని ప్రజా ప్రతి నిధులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు యువకులు రామ్ లక్ష్మయ్య తెల్లపాడు గ్రామపంచాయతీ టిడిపి యువకులు ప్రజలు పోరుమా మిళ్ల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ట్రిప్పర్, జెసిబి సీజ్

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలంలోని నంది మండలం గ్రామ సమీపాన ఉన్న పాపాగ్ని నది నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రిప్పర్ను, జెసిబి ని పెండ్లిమర్రి పోలీసులుశుక్రవారం స్వాధీనం చేసు కున్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వెళ్లి జెసిబి ని, ట్రిప్పర్ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు..టీడీపీ శ్రేణులు.



పీలేరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాపీలేరు జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగానే చంద్రబాబుపై నిందలు వేసివచ్చే ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు.వారు పీలేరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాలంటీర్‌లను రెచ్చగొట్టి దాని ద్వారా రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తుందని, వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదని, ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు వలంటీర్ వ్యవస్థ కాకుండా ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్ పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ కోరిందని అన్నారు.గ్రామ, వార్డు సచి వాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నప్పటికీ గ్రామంలో సగటున 45మంది వరకు పెన్షన్ దారులు ఉండగా రోజుకు20మందికి ఇచ్చిన రెండు రోజుల్లో పెన్షన్ ప్రక్రియ పూర్తి చేయచ్చునని అన్నారు.పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెంక్షన్ తో జగన్మోహన్ రెడ్డి కొత్త డ్రామా కు తెర లేపారన్నారు. మొట్టమొదటి సారిగా పెన్షన్ పథకం ప్రవేశ పెట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావు రూ. 35 రూపాయలతో పథకం ప్రారం భించారని, 2014లో చంద్రబాబు ముఖ్య మంత్రి అయిన తర్వాత రూ,200 రూపాయలు చేశారని 2000చేసింది చంద్రబాబే నని అన్నారు. ఏడాదికి రూ. 250 రూపాయలు పెంచి ఐదేళ్లల్లో వెయ్యి రూపాయలు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని అన్నారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పెన్షన్ లబ్ధిదారులకు 4.000వేలు పెన్షన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లె బాబు రెడ్డి, వారణాసి శ్రీకాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, షామియానా జయన్న, కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, కోటపల్లె శివారెడ్డి, కోటపల్లె గుట్టం నరేష్ రామ్ కుమార్ రెడ్డి, నల్లారి రియాజ్, రెడ్డిబాష, ముబారక్, షౌఖత్,చాను, బాబు, రామకృష్ణ, చంద్రయ్య, సుబ్బయ్య, ప్రసాద్వెంకట రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరిని కలిసిన కొండా నరేంద్ర



కురబలకోట, మేజర్‌న్యూస్ :భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షు రాలు దగ్గుపాటి పురందే శ్వరిని తంబళ్లపల్లి నియోజక వర్గం, బి. కొత్త కోటకు చెందిన టిడిపి నాయకులు, ప్రముఖ పారి శ్రామిక వేత్త కొండ నరేంద్ర శుక్రవారం అమరా వతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. తంబళ్ల పల్లి నియో జక వర్గంలో ప్రస్తుతం నెల కొన్న రాజ కీయ పరిస్థితుల గురించి కాసేపు చర్చిం చారు. ఈ సందర్భంగా కొండా నరేంద్ర మాట్లా డుతూ తంబళ్లపల్లి నియోజక వర్గంలో తాను చేపట్టిన రైతు సదస్సులు, ఇతర కార్యక్రమాలపై ఆమెకు వివరిం చగా ప్రత్యే కంగా ప్రశం సించారని తెలిపారు. ప్రజలకు నిస్వార్ధ మైన సేవలను అందించ డానికే తాను రాజకీయరంగ ప్రవేశం చేశానని తాను పుట్టిన నియోజకవర్గం ప్రజలకు మంచి చేయాలన్నదే తన సంకల్పమన్నారు. తంబళ్ల పల్లి నియోజ వర్గం పరిస్థితుల్ని పరిశీలిస్తున్నామని, నియోజవర్గన్ని అభి వృద్ధి పరిచే దశగా మంచి నిర్ణయం తీసుకుంటామని పురందేశ్వరి తెలియ జేసినట్లు కొండా నరేంద్ర తెలిపారు.

## సుగవాసి సుడిగాలి పర్యటన

మొదటి పేజీ తరువాయి

తెలియజేస్తూ, రాజంపేట ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని, మాటల కంటే చేతలనే ఎక్కువగా నమ్ముతానని, పార్టీ ఆదేశాల మేరకే రాజంపేటలో బరిలో దిగుతున్నానని, ఒక తెలుగుదేశం నాయకుడిగా, కార్యకర్తగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని, అండగా కూడా ఉంటారని ఆయన తెలియజేశారు.

### మైనార్టీలతో మమేకం

శుక్రవారం నాడు మైనార్టీలకు ప్రత్యేక రోజుగా ఉన్నందున అదే రోజు రాజంపేట తెలుగుదేశం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మైనార్టీలతో మమేకమయ్యారు. పవిత్ర రంజాన్ మాసంలో మైనార్టీలకు కలుసుకోవడం ఆనందంగా ఉందని, తమ కుటుంబానికి మైనార్టీలకు ప్రత్యేక అనుబంధం ఉందని, మైనార్టీలలో తమ కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉందని, తమ కుటుంబం ఎల్లప్పుడూ మైనార్టీలకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. మైనార్టీల మద్దతు తనకు అందించి రాజంపేటలో ఎమ్మెల్యే విజయం సాధించేందుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## సమతావాదికి మమతల నీరాజనాలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్..ప్రవీణ్ చంద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు హాజ రయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లా డుతూ నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా ఇలా ఉత్సవ కార్య క్రమాలు నిర్వహించు. కుంటున్నాం అంటే.. ఆదర్శనీ యులు.. డా. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల కృషి ఫలితమే అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఆ నాడు.. ఆయన కష్టపడి చదవడం వల్లనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం “సమతా దివస్” గా పరిగణించడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ స్ఫూర్తితో.. జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం.. అధికారులు పాటుపడాలని సూచించారు. జేసీ గణేష్ కుమార్మాట్లాడుతూ... పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు.జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. యావత్ భారతావనికే ఆదర్శ ప్రాయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ప్రతి ఒక్కరూ.. అణ గారిన అన్న ఆలోచనను.. పక్కన పెట్టి.. గొప్ప ఆలోచనతో కష్టపడి ముందు కెళితేనే.. ఉన్నత స్థానంలోకి అడుగిడతాం.. అన్న నిజాన్ని గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్ల ఈడీ డా. వి. బ్రహ్మ య్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు మహేశ్వర్ రెడ్డి, వీరన్న, ఫిషరీస్ డీడీ శాంతి, విద్య, సాంఘిక సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వైకాపా అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి

### వైకాపా అభ్యర్థులకు మద్దతుగా వైయస్ మనోహర్ రెడ్డి ప్రచారం



పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్:రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషిచేసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే కడప జిల్లాను అభివృద్ధి చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణములోని వివిధ ప్రాంతాల్లో ఆయన పులివెందుల అసెంబ్లీ నియోజక వైకాపా అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి లకు మద్దతుగా ఇంటింట ప్రచారం చేపట్టారు పట్టణంలోని పాత ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రి నుండి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారం జెండా మాని వీధి శ్రీనివాస థియేటర్ వీధి పలు ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డి లను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారానికి పులివెందుల మున్సిపాలిటీ ఓటర్లు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ ఆఫీస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ గంగాధర్ రెడ్డి కోడి రమణ, కోళ్ల భాస్కర్, తోపాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగులకు -రంజాన్ తోఫా వితరణ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక రాజు సర్కిల్ నందు ఉన్న బాబా టింబర్ డిపో యాజమాన్యం షేక్ సందాని భాష ఆధ్వర్యంలో దివ్యాం గులకు రంజాన్–తోఫా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ కుల మతాలక తీతంగా దివ్యాంగులు కూడా రంజాన్ పండుగ జరుపుకోవాలని కోరారు. సరుకులు, రంజాన్ తోఫా రూపంలో అందించారు. బాబా టింబర్ డిపో అధినేత సందాని భాష దివ్యాంగునికి 1100 రూపాయలు విలువ చేసే రంజాన్ – తోఫా కిట్టు అందించడం ఆనందకరమైన విషయమని తెలిపారు. డబ్బు అందరికీ ఉంటుంది. దానగుణం కొందరికి మాత్రమే ఉంటుంది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు చలపతిరావు ,కార్యదర్శి రషీద్, యదార్థుడు, కరిముల్లా, ఖాదర్ , తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చంద్రబాబుకే సాధ్యం-టిడిపి నాయకురాలు చంద్రమ్మ



పీలేరు, మేజర్‌న్యూస్: గత ఎన్ని కలలో బీసీలను మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని నట్టేట ముంచి నా పార్టీని వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పి టిడిపికి అఖండ మెజారిటీతో గెలిపిం చాలని పీలేరు నియోజక వర్గం బీసీ సెల్ మహిళా విభాగమ అధ్యక్షురాలు శ్రీరామ లక్ష్మణ ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు బి.చంద్రమ్మ శుక్రవారం తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు పెద్దపీట వేశారని మొట్టమొదట ఆయనే బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించారని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తగిన పదవులు ఇచ్చారని. ఉన్నత పదవులు నిమిత్తం విద్యార్థులకు విదేశాలకు పంపారని. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే బీసీ రక్షణ చట్టం 50 ఏళ్లకే 4000 పెన్షన్ ఇస్తారని చేతివృత్తుల వారికి పనిముట్లు సరఫరా చేస్తారని ఆమె తెలిపారు. పీలేరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థులు శాసనసభ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, బిజెపి ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అందరికీ తెలిసిన వారేనని గతంలో వీరి పాలనలో నియోజకవర్గంలోని ఆరు మండలాలలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని పీలేరులోని పించా నదిపై మూడు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం మదనపల్లి రోడ్డులో ఐదు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం పీలేరు లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పంచాయతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్ వరకు రోడ్డు విస్తరణ సిసి రోడ్లు హై మ్యాక్స్ లైట్ల ఏర్పాటు, కె.వి పల్లి మండలం జిల్లెల్ల మందపించా నదిపై నాలుగు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు మురికినీటి కాలువలు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారని కలికిరిలో సైనిక్ స్కూల్ జే ఎన్ టి యు విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కళాశాల వంటి ఎన్నో పనులు చేసి స్థాపించారని వీరు మళ్లీ అధికారంలోనికి వచ్చిన వెంటనే రెండింతల అభివృద్ధి చేస్తారని చంద్రమ్మ తెలిపారు.

# కలసి పనిచేద్దాం

మొదటి పేజీ తరువాయి

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు పనిచేయాలని బిజెపి ప్రముఖ నాయకులకు పిలుపు నిచ్చారు. రాజంపేట పార్లమెంట్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం శుక్ర వారం అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం,రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఏపీ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మేనేజ్మెంట్ కమిటీ తమకు కేటాయించిన విభాగాలలో పనిచేసి కమలం పువ్వును ఓటర్లకు చేర్చి కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కేటాయించిన నిధులను గురించి తెలియజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ మాట్లాడుతూ గతంలో 2014లో భార తీయ జనతా పార్టీ లోక్ సభ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేసి తక్కువ సమయమైనప్పటికీ అత్యధిక ఓట్లు సాధించి ఉండడం సానుకూల అంశంగా తీసుకుంటూ అన్ని విభాగాలు సమన్వయం చేసుకొని ఎన్నికల కోసం పనిచేస్తూ ముఖ్యంగా మూడు పార్టీలను సమన్వయం చేసుకొని ఒక మాజీ ముఖ్యమంత్రి ఈ ప్రాంతం నుండి లోక్ సభ అభ్యర్థిగా ఎన్నికైతే గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన పీలేరు నియోజకవర్గం చేసిన అభివృద్ధిని గురించి తెలియజేస్తూ తగిన ప్రణాళికలతో పనిచేయాలని తెలియజేశారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొత్తు ధర్మం అనుసరించి అందరిని కలుపుకుపోయి బూత్ స్థాయిలో మన కమలం గుర్తును ఓటర్లకి తెలియ జేయాలని మరీ ముఖ్యంగా రాజకీయ అవగాహన ఉన్నటువంటి వారు ఆ పార్టీల ఓటు శాతాన్ని అంచనా వేసి బూతు వారి తటస్థ ఓటర్లను మన పార్టీ వైపు ఆకర్షించే ప్రణాళికలను, గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అలాగే మహిళల అభ్యున్నతి కోసం మిల్క్ చిల్లింగ్ యూనిట్ల కేటాయించడం డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ పథకం కల్పించడం లాంటి విషయాలని తెలియ జేశారు. అలాగే చిత్తూరు జిల్లా కరువు తీర్చడానికి కండలేరు ప్రాజెక్టు ద్వారా 7000 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధిని కోరుకున్న కిరణ్ కుమార్ రెడ్డి ఒకవైపు,దోచుకున్న వారు అటువైపు ప్రాజెక్టుల కోసం నిధులు కేటాయించిన వారు ఒకవైపు,ఆ ప్రాజెక్టులు ధ్వంసం అయిపోయిన పట్టించుకోని వ్యక్తులు వైసీపీ వైపు రైతులకు పాల ఉత్పత్తుల ధరను అత్యధికం వచ్చేలా అవకాశం కల్పించిన కిరణ్ కుమార్ రెడ్డి మన వైపు, ఆ పాల ధరను కూడా వారే నిర్ణయించి రైతుల కష్టాన్ని దోచు కుంటున్న వైసీపీ వారు ఉన్నారని,మరి ఎవరు కావాలో ప్రజలు నిర్ణయించు కోవలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు.నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం కీలకమైన పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి 10 సంవత్సరాల కాలంలో ఏం అభివృద్ధి చేశారని, మళ్లీ ఓటు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. ఒకవైపు అన్నమయ్య డ్యాం నాశనం అయిపోతే ఇంతవరకు ఒక తట్టెడు మన్ను కూడా తొలగించిన పాపాన పోలేదన్నారు.మూడు సంవత్సరాలుగా ఆ వరద బాధి తులకు ఎటువంటి పునరావాస సౌకర్యాలు కల్పించ లేదని, ఒక్క భారతీయ





జనతా పార్టీ మాత్రమే వారికి కావలసినటువంటి రేకులు తదితర ప్రాథమిక సౌకర్యాలని కల్పించిందన్నారు.ఈ ప్రాంతంలో పది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి తప్ప ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.కావున వైసిపి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించి మంచి పరిపాలన అధ్యక్షుడైన కిరణ్ కుమార్ రెడ్డిని లోక్ సభ అభ్యర్థిగా ఎన్నుకోవడానికి పార్టీ వ్యక్తులందరూ నిర్విరామంగా కృషి చేయాలని కోరారు.బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ 1996లో భారతీయ జనతా పార్టీకి ఎక్కువ సీట్లు రావడం వల్ల వాజ్ పేయి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ తగినంత మెజారిటీ లేకపోవడం వల్ల ఆనాడు వాజపేయి ఈ దేశం యొక్క అభివృద్ధికి ఎటువంటి కృషి చేసినటువంటి కాంగ్రెస్ యొక్క వైఖరిని తూర్పారపడుతూ అందుకు నిరసనగా తను రాజీనామా చేయడం ద్వారా దేశ ప్రజలలో ఒక కదలికను తీసుకొచ్చారన్నారు.కావున ఈరోజు ఒక సువర్ణ అవకాశం వచ్చింది కనుక అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు. బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు మరియు రాజంపేట లోక్ సభ ఎన్నికల ఇంచార్జ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్రం లో అధికారంలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులైనటువంటి ఎంపీలు గాని, ఎమ్మెల్యేలు గానీ స్థానిక సంస్థల నాయకులకు కానీ లేకపోవడం వల్ల ఈ రోజుకి ఒక రేషన్ కార్డు గాని, ఒక ఇంటి పట్టా గాని,ఒక పెన్షన్ గాని ఇప్పించలేని పరిస్థితి లో ఉండడం చాలా బాధాకరమన్నారు. రాజంపేట పార్లమెంట్ అధ్య క్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లోక్ సభ, శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను గురించి తెలియజేస్తూ ఈ వైసీపీ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తెలియజేసిన విషయాల్లో విఫలమైన తీరుని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర కో–ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గోపాల్ రెడ్డి,జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,రాజంపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, కృష్ణ యాదవ్,ఆనంద గజపతిరాజు,కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,జిల్లా ఉపా ధ్యక్షులు రాచిపల్లి కృష్ణమూర్తి,పులి నరేంద్ర కుమార్ రెడ్డి,అయూబ్ ఖాన్,మల్లికా రాణి, చీర్ల శ్రీనివాస్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్లు భగవాన్,పొత్తూరి శ్రీకాంత్, మంగరాజు, జగదీష్, పూల నాగరాజు కృష్ణయ్య వర్మ,రాజారెడ్డి పచ్చిపాల వసంత కుమార్, పిల్లస్వామి నాయక్,రాజంపేట పార్లమెంట్ మహిళా మోర్చా అధ్య క్షురాలు బాల జ్యోతి,చిత్తలూరి శ్రీరాములు,భాస్కర్ రెడ్డి,గిరి ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనను అంతం చేద్దాం

### ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోషన్న



కాశినాయన, మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గ కాశీనాయన మండలం రెడ్డి కొట్టాల పంచాయతీ, కత్తెర గండ్ల పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల, చెన్నారం గట్టుమీద గ్రామంలో తెలుగుదేశం పారీ బిజెపి పార్టీ జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను అందులో ప్రవేశపెట్టిన కీలకమైన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కమలం గుర్తుకు ఓటేసి బద్వేలు నియోజకవర్గ ఉమ్మడి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను గెలిపించమని కోరిన "బొజ్జ రోషన్న" ఈ కార్యక్రమంలో బిజెపి తాలూకా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు, కాశినాయన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాజారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మురుకుటి గురువి రెడ్డి, కాశి నాయన మండల తెలుగు యువత అధ్యక్షులు పంగా రవీంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విజయకుమార్ రెడ్డి, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా షకీలా బేగం, జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్, బిజెపి నాయకులు తిప్పలూరి రామసుబ్బారెడ్డి, బొబ్బినేని రోహిత్ కుమార్ రెడ్డి, చెన్నారం భాస్కర్ రెడ్డి, వంకల భాస్కర్ రెడ్డి,వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు కొండా దుగ్గిరెడ్డి,బి. రామసుబ్బారెడ్డి, పోతుగంటి బాలాజీ, నరసింహ, కొమ్మర్ల రామ కృష్ణ, బాషా , జీ శ్రీను, సోమిరెడ్డి, బాలయ్య, జనసేన వెంకటేష్, నంద కిశోర్, హుస్సేన్ బేగ్, సిద్దు, సిద్దయ్య, సతీష్, ప్రదీప్, సుదర్శన్, హరీష్, తదితరులు ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వం అమలు చేసే పథకాల గురించి వివరించారు.ఓటర్లను తమ ఓటు హక్కును తెలుగుదేశం,జనసేన బలపరిచిన బిజెపి అభ్యర్థి రోషన్న కమలం గుర్తుపై గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రార్థించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తమ ప్రభుత్వం చేయబోయే పథకాలను వివరించారు దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం.. – ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు.. – తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3,000 రూపాయలు అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం,పాత పెన్షన్ అర్హులందరికీ నెలకు 4,000 పెంచుతాం.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాకు ఒక అవకాశం ఇవ్వండి మీ గ్రామం మరియు మీ నియోజకవర్గంలోని అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# రాజంపేటలో పోటీకి సై .. బత్యాల భారీ బల ప్రదర్శన..

- వేలాదిగా తరలివచ్చిన బత్యాల అనుచర వర్గీయులు
- రాజంపేట నుంచి పోటీ చేసేందుకు సిద్ధం అంటున్న బత్యాల
- 10 వేల మందితో పట్టణంలో భారీ ర్యాలీ
- అడుగడుగునా జననీరాజనాలు
- బత్యాల ముద్దు - సుగవాసి వద్దు అంటూ నినాదాలు
- బత్యాలకే టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్న టీడీపీ , జనసేన నాయకులు





రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రాజంపేటలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి సై అంటూ బత్యాల చంగలరాయుడు శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలో 10 వేల మందితో కలిసి భారీ బలప్రదర్శన ర్యాలీ నిర్వహించారు . ఇందుకు ప్రజలు అడుగడుగునా జననీరాజనాలు పలికారు . అన్నమయ్య జిల్లా రాజంపేట టీడీపీ అభ్యర్థిగా చివరివరకు పోటీపడిన భత్యాల చెంగల్ రాయులుకు టిక్కెట్ ఇవ్వకుండా రాయచోటికి చెందిన సుగవాసి బాల సుబ్రహ్మణ్యంకు టిక్కెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం రైల్వే కోడూరు లోని బత్యాల వర్గీయులు, టీడీపీ శ్రేణులు, జనసేన నాయకులు ఐకమత్యంగా చేపట్టిన బత్యాల బలప్రదర్శన ర్యాలీకి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కోడూరు , ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు , చిట్వేలి మండలాలనుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి బత్యాలకు బ్రహ్మరథం పట్టారు . ఈ ర్యాలీకి టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ తన అనుచర వర్గంతో వెళ్లి సంపూర్ణ మద్దతు ప్రకటించి ర్యాలీలో చివరివరకు ఆయనతో పాటు పాల్గొన్నారు. బత్యాల సొంత గడ్డ రైల్వే కోడూరులో భారీ బలప్రదర్శన ర్యాలీ భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని టీడీపీ , జనసేన , బత్యాల వర్గీయులు మొత్తం 10 వేల మందితో కలిసి ముందుగా వెంకయ్య స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుంచి ప్రారంభమైన ర్యాలీ టోల్గేట్ సర్కిల్, అల్లూరి సీతారామరాజు విగ్రహం, బీఆర్ అంబేత్కర్ విగ్రహం, అలాగే శివాలయం సమీపంలోని శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహం వద్ద నార్జల హేమరాజ్, పోతురాజు నవీన్ లు కలిసి క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి బత్యాలకు గణ స్వాగతం పలికారు. రాజంపేట టీడీపీ టిక్కెట్ బత్యాలకే ఇవ్వాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా లక్ష్మి ప్యారడైజ్ వరకు ర్యాలీ కొనసాగించారు. దారి పొడవునా బత్యాలకు ప్రజలు జననీరాజనాలు పలికారు . బత్యాల ముద్దు ..సుగవాసి వద్దు అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. గంటలపాటు బత్యాల వర్గీయులు చేసిన నినాదాలతో కోడూరు దద్దరిల్లింది . టీడీపీ లో చోటుచేసుకున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బత్యాల నిర్వహించిన ఈ బలప్రదర్శన ర్యాలీ రాజకీయవర్గాల్లో, ప్రత్యేకించి టీడీపీలో చర్చనీయాంశమైంది. ఇటు సొంతగడ్డ రైల్వే కోడూరు నియోజకవర్గం, అటు రాజంపేట నియోజకవర్గంలో వేలాది మందితో బల ప్రదర్శన చేసి తన సత్తా చాటడంతో ఇటు టీడీపీలో అటు వైసీపీలో గుబులు మల్లుకుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా బత్యాల చంగల్రాయుడు మాట్లాడుతూ 2019లో టీడీపీ అధిష్టానం రాజంపేట నుంచి పోటీ చేయమని అడిగితే నేను పోటీ చేయను అని చెప్పినా వినకుండా కచ్చితంగా నువ్వే పోటీ చేయాలనీ చెప్పారు. అధిష్టానం కోరిక మేరకు పోటీ చేసి ఓడిపోయానన్నారు. ఈసారి టిక్కెట్ నీకే ఇస్తున్నాను నువ్వు వెళ్లి ప్రచారం చేసుకో అని మా నాయకుడు చంద్రబాబు నాయుడు తనకు తెలిపినట్టు తెలియజేసారు. అయితే గడిచిన ఈ ఐదు సంవత్సరాలు రాజంపేట నియోజకవర్గంలో ప్రతి గడప తొక్కుతూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ వచ్చానన్నారు . కానీ ఏమి జరిగిందో తెలియదు కానీ ఎక్కడో రాయచోటి వాసి అయిన బాలసుబ్రమణ్యం కు ఎందుకు టిక్కెట్ ఇచ్చారో నాకు అర్థంకావడం లేదని వాపోయారు . ఏది ఏమైనా క్యాడర్ బట్టి నా నిర్ణయం ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంత గాని నరసింహ ప్రసాద్, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, భువన, జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### అసంతృప్తుల గురి ఎవరిపై

రాజంపేట, రైల్వే కోడూరు లో టిడిపి టికెట్ దక్కని అసంతృప్తులు రెబల్ గా దిగేందుకు సిద్ధమవుతుండడంతో వారి గురి ఎవరికి తగలనుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం రైల్వే కోడూరులో బత్యాల చేసిన బల ప్రదర్శనకు ఆయనతోపాటు పంతగాని నరసింహ ప్రసాద్ హాజరవడంతో రాబోయే ఎన్నికల్లో రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గంలలో టికెట్ దక్కని నాయకుల వ్యూహం ఏమిటో అర్థం కాక పోటీ చేస్తున్న అభ్యర్థులు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మరి చూడాలి బత్యాల, పంతగాని దెబ్బ ఎవరికి తగలబోతుందో వేచి చూడాలి.

# బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తాం

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా



కడపసిటి, మేజర్‌న్యూస్: బలిజల సంక్షేమానికి కృషి చేయడమే కాకుండా, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా లు అన్నారు శుక్రవారం నగరంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో కడప, కమలాపురానికి చెందిన బలిజల ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలిజలకిచ్చిన ప్రాధాన్యత ఏ పార్టీ ఇవ్వలేదని చెప్పారు. మళ్ళీమనం రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారని చేసుకుంటే రాష్ట్ర అభివృద్ధి మరింత జరుగుతుందని చెప్పారు మీరు కోరిన విధంగా కడప లో బలిజలకు భవన్ , కళ్యాణ మండపం నిర్మిస్తామని అలాగే వైసీపీ నేత బలిజల సీనియర్ నాయకుడు తుమ్మల కుంట శివ శంకరకు గుర్తింపు ఇవ్వడం జరిగుతుందని చెప్పారు ఈ కార్యక్రమం లో నగర మేయర్ కె సురేష్ బాబు,ఎమ్మెల్సీ రామ చంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్,అడా చైర్మన్ గురు మోహన్,గండి ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కృష్ణ తేజ , టిటిడి బోర్డు చైర్మన్ మాసీమ బాబు కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి,నాగ మల్లిక, ఉమా మహేశ్వరి, సింధు, సాయి పేట శ్రీను,వైఎస్సార్ సీపీ కాపు నాయకులు దాసరి శివ,తోట క్రిష్ణా, కిరణ్, కొండయ్య, రెడ్డి ప్రసాద్,శివ కేశవ హరప్పా,రాజా, ప్రసాద్ గోపాల కృష్ణ, పెద్ద ఎత్తున మహిళలు బలిజ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# 50 కుటుంబాలు వైసిపిలో చేరిక



కడప రూరల్ మేజర్‌న్యూస్: నగరం లోని 2వ డివిజన్ చలమారెడ్డి పల్లె నందు డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, డివిజన్ నాయకులు బాల కొండయ్య, సుబ్బయ్యల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కడప నగర మేయర్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కడప రాజంపేట పార్లమెంట్‌ల రీజినల్ కో ఆర్డినేటర్ సురేష్ బాబు, డిప్యూటీ సిఎం అంజాద్ భాషాల సమక్షంలో చేరారు. ఇందులో ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్తకులను కించపరిచే విధంగా చంద్రబాబు మాట్లాడడం సరికాదు

### చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడ్డ ఆర్యవైశ్యులు



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: వర్తకులు వ్యాపార కార్యక్రమాల మాటున అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు అంటూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు మాట్లాడడం సరికాదు అని ఆయన వ్యాఖ్యలపై పులివెందుల ఆర్యవైశ్యులు మండిపడ్డారు. శుక్రవారం పులివెందులలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు రావులపాలెంలో నిర్వహించినటువంటి బహిరంగ సభలో వర్తకులు నిత్యావసర సరుకుల మాటున గుట్కా గంజాయి మరియు ఇతర నిషేధిత పదార్థాలను సరఫరా చేస్తున్నారంటూ చేసినటువంటి వ్యాఖ్యలపై ఆర్య వైశ్యులు వ్యాపారస్తులు మండిపడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం, దేశానికి దిశా నిర్దేశం చేశానంటూ చెప్పుకునే చంద్రబాబు ఒక వర్గం వారిని అవమానించే విధంగా మాట్లాడడం సరికాదు అని ఆ వర్గం వారు చంద్రబాబు పార్టీలో కూడా ఉన్నారని బహిరంగ సభలలో ఏదైనా మాట్లాడాలి అని అనుకుంటే ఆ వర్గం వారి అభిప్రాయాలను తీసుకుంటే బాగుంటుందని కేవలం ఎన్నికల సమయాలలో ఇలాంటి మాటలు మాట్లాడడం భావ్యం కాదు అని కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి ఇంటి గడప దాటలేదని అలాంటి పరిస్థితులలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజలకు అందవలసినటువంటి నిత్యవసర సరుకులను ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అందజేయడం జరిగిందని అలాంటి పరిస్థితుల్లో కూడా అనేకమంది వ్యాపారస్తులు మృత్యువాత పడ్డారని, అటువంటి వ్యాపార వర్తకులను కించపరిచే విధంగా మాట్లాడడం చంద్రబాబుకే చెల్లుతుందని రాజకీయ లబ్ధి కోసం ఇలాంటివి దిగజారుడు మాటలు మాట్లాడడం సబబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కరుణాకర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ పులివెందుల వర్తక యూనియన్ అధ్యక్షుడు పుల్లగూర సుధాకర్ గండి ఆంజనేయ స్వామి దేవస్థానం సభ్యుడు పబ్బతి సాగర్ పులివెందుల అమ్మవారి శాల ట్రెజరర్ గంగాధర,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# అనుమానస్పదంగా మహిళ మృతి

చెన్నూరు, మేజర్‌న్యూస్ : అనుమానస్పదంగా మహిళ మృతి చెందిన సం ఘటన మండల పరిధిలోని శాటిలైట్ సిటీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాధవరంకి చెందిన జింక లక్షుమ్మ (45) అనే మహిళ గత 2 సంవత్సరాలగా శాటిలైట్ సిటీలో ఒంటరిగా జీవిస్తుందని. 15 సంవత్సరాలుగా తన భర్త నుండి విడిపోయి ఇళ్లల్లో పని చేసుకుంటూ డి బ్లాక్ లోని మూడవ అంతస్థులో ఒక్కతే ఇంట్లో నివాసం ఉం టుందని. ఘటన పై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు చూడగా మృతి చెంది మూడు రోజులు అయి నట్లుగా ఉందని. మృతురాలికి వివాహమైన కుమారుడు, కుమార్తెలు ఉన్నా రని. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు.

# బడుగు బలహీనవర్గాల అభివృద్దే మా ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

-సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలి

-అడుగడుగున జననిరాజనం పట్టిన సుండుపల్లి పట్టణ ప్రజలు

-మండలంలో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథరెడ్డి



సుండుపల్లి, మేజర్‌న్యూస్:బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలన్న, అవ్వ తాతలకు 4000 రూపాయలు పింఛను రావాలన్నా, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ జరగాలన్న, రైతన్నలకు పంటల రుణమాఫీ జరగాలన్న, రాష్ట్రం సస్య శ్యామలంగా ఉండాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందా లన్న, వాలంటీలకు పూర్తిస్థాయి మద్దతు లభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని రాజంపేట పార్లమెంటు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజం పేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు సుండుపల్లి మండల కేంద్రంలో ఎన్నికల శంఖా రావాన్ని పూరించారు. ఎన్నికల ప్రచార నిమిత్తం సుండుపల్లి పురవీధుల్లో ప్రజలకు అభినందనం చేస్తూమళ్లీ మరొకసారి ఆశీర్వదించాలని సుండుపల్లి ప్రజానీకాన్ని అభ్యర్థిం చారు. మరో మరో ఆశీర్వదిస్తే సుండుపల్లి మండలం రుణం తీర్చుకుంటామని, అభివృద్ధి పథంలో మండలాన్ని నడిపిస్తామని, యువతకు తోడుగా నిలుస్తామని, అవా తాతలకు భరోసాగా ఉంటామని తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా ఎన్నికల అనంతరం అందిస్తామని తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఎన్నికల ప్రచారం నిమిత్తం సుండుపల్లికి విచ్చేసిన రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్ద రెడ్డి మిథున్ రెడ్డి కి, ఆకేపాటి పార్టీ అమర్నాథ్ రెడ్డికి సుండుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపు అజయ్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతా రాణి, గాలివీటి మదన్ రెడ్డి, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి ల ఆధ్వర్యంలో భారీగా భానుచంచాలను పేలుస్తూ, క్రేన్ తో పూలదండలను వేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం సుండుపల్లి పింఛా రోడ్డు మార్గంలో ఉన్న నూతనంగా ముస్తాబైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.

## మరో మారు ఆశీర్వదిస్తే మండల అభివృద్ధికి కృషి చేస్తాం

ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన పార్లమెంటు అభ్యర్థి పెద్దరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకపాటి అమర్నాథ్ రెడ్డి లు సుండుపల్లి మండల కేంద్రం నడిబొడ్డున ప్రసంగిస్తూ మండలంలో ప్రధాన సమస్యలుగా ఉన్న ప్రతి సమస్యలను పరిష్కరిస్తామని కార్యకర్తలకు, మండల ప్రజలకు అండగా ఉంటామని, మండల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని, తాగునీరు సాగునీరుమండలానికి అందాలంటే మళ్ళీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గోపవరం పంచాయతీ లో ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:స్థానిక గోపవరం పంచాయతీలోని భగత్సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, సర్పంచ్ గద్దెమోషలు ఘణంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెలుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పాలనతో పాటు ప్రొద్దుటూరులో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మీకు మీ కుటుంబానికి మేలు చేసి ఉంటేనే తిరిగి తమను ఆశీర్వదించాలని అన్నారు. కుల, మతాలకు పార్టీలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు కొండయ్య, వార్డు మెంబర్లు మధు, సిద్దయ్య, వెంకట్, ఎంపీటీసీ భూషణ్ రవి, దస్తగిరిరెడ్డి, వైకాపా నాయకులు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే తెలుగుదేశం కూటమి ధ్యేయం

అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

'పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో బీటెక్ రవి'



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ప్రజలకు తెలియజేశారు. పులివెందుల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలోభాగంగా శుక్రవారం తొండూరు మండలంలోని పాలూరు, లింగాల మండలంలోని ఇంటి ఓబయ్య పల్లె, రామాపురం, కమ్మవారిపల్లె, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక ప్రజలతో, టిడిపి, బిజెపి, జనసేన, శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు అందించటం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న భుపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల ఇంచార్జిలు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 గడ్డివాములు దగ్ధం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో శుక్రవారం 10 గడ్డివాములు దగ్ధమయ్యాయి. ప్రమాదవశాత్తు గడ్డివాములపై నిప్పురవ్వలు పడి మంటలు చెలరేగడంతో ఒక గడ్డివాము నుండి మరో గడ్డివాము కు మంటలు వ్యాపించాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు రావడంతో స్థానిక ప్రజలు ప్రొద్దుటూరు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల సహకారంతో మంటలను ఆర్పారు.ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి,శివారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, ఓబుల్ రెడ్డి, అంకిరెడ్డిలకు చెందిన దాదాపు పది గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపు పది లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

## కడప రిమ్స్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కడప క్రైం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కడప రిమ్స్ పిఎస్ సి ఐ కె రామచంద్ర ఆధ్వర్యం లో రిమ్స్ ఎస్.ఐ ప్రతాప్ రెడ్డి, పోలీస్, 'సశస్త్ర సీమాబల్'(ఎస్ ఎస్ బి)బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆర్కే నగర్, తిలక్ నగర్, చలామారెడ్డి పల్లి, బీడీ కాలనీ ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.ప్రశాంత వాతా వరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు లు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాం గం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా చుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు

# వరద సమక్షంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:తాను ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని, వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని టీడీపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఈశ్వర్ రెడ్డి నగర్ లో దాదాపు 100 కుటుంబాలు ఎమ్మార్పీఎస్ బాలయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి.నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరదరాజుల రెడ్డి,నంద్యాల కొండారెడ్డి, కొని రెడ్డి శివచంద్రారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ లను వారు రామేశ్వరం నుండి ఈశ్వర్ రెడ్డి నగర్ కు ర్యాలీగా తీసుకువెళ్లారు. అనంతరం వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఈశ్వర్ రెడ్డి నగర్, పెన్నా నగర్ లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందాయి అన్నారు. ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి పేరుతో కోట్లు దోచుకుంటున్నాడని ఆయన తెలిపారు. అభివృద్ధి జరిగింది రాచమల్లు, ఆయన కుటుంబ సభ్యులు, ఆయన అనుచరులకేనని , అవినీతి ఎమ్మెల్యే రాచమల్లుకు బుద్ధి చెప్పాల్సింది ప్రొద్దుటూరు ప్రజలే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్తియార్, సుధాకర్ రెడ్డి,ఘంటసాల వెంకటేశ్వర్లు, పెద్ద గంగయ్య, చిన్న గంగయ్య, వంశీ, శివకుమార్, బాలకృష్ణ, అక్కమ్మ, లక్ష్మి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి సస్పెన్షన్

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: విధుల్లో నిర్లక్ష్యం వహించిన పెండ్లిమర్రి ఎస్సై సునీల్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ సిహెచ్ విజయ రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి వహించడం వల్ల శాఖ పరమైన చర్యలు తీసుకున్నారు. కడప ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా పోలీసులు విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఐజీ హెచ్చరించారు

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు.కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, ఉపప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అంతే గాక జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారని అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయనచురుగ్గాపాల్గొన్నారు.సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచి బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడు తూ భారత రాజ్యాంగంలో పొందుప రిచిన సమాన త్వం,అంట రానిత నం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఉన్నతమైనదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్, జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రదీప్ కుమార్, రమాదేవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత వీణ విజయ రామరాజు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమం కోసం జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు వీణా విజయరామరాజు అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీణా విజయరామరాజు వర్ధంతి, బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు నిర్వహించి వారి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ,సంఘ నాయకుడిగా, ఎమ్మెల్సీగా నిరంతరం విద్యారంగం అభివృద్ధి కోసం వీణా విజయరామరాజు కృషి చేశాడన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి వీణా విజయరామరాజు అన్నారు. విద్యారంగ అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించినపుడే సాధ్యమన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం తమ సర్టిఫికెట్లు రద్దు చేసి వెనుకడుగు వేయని నిబద్ధతగల నాయకుడన్నారు. ఉపాధ్యాయ సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి,ఉమ్మడి ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఘనత వీణా సొంతమన్నారు. సిపియస్‌ను రద్దు చేసి, ఓపియస్‌ను పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు యు.సుబ్రమణ్యం,ఓ.చంద్రహాసరెడ్డి,సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్‌బాబు, కుళ్లాయప్ప, మండల ప్రధాన బాధ్యులు రవీంద్రబాబు, పుల్లయ్య, వెంకటరెడ్డి,శ్రీనివాసులు, అబ్దుల్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రభుత్వ విప్ కొరముట్ల



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తి, దేశం గర్వించదగ్గ నాయుకుడని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు . జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా ఎక్కడైతే భారతీయులు ఉన్నారో వారందరూ కూడా ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన రైతుల కోసం, కార్మికుల కోసమైతేనేమి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఆ సంస్కరణలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ అన్నివిధాలుగా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుల అన్వర్ భాష, కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్, సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ పుష్పలత, డివి రమణ, నగిరిపాటి వెంకటేష్, నగరిపాటి నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు భూంపాటి నాగరాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏమి ఉపాయం బాస్....!



బద్వేలు మేజర్‌న్యూస్: కొంత సృజనాత్మకంగా ఆలోచించాలి అని చెప్పే ప్రయత్నంలో భాగంగా ముత్యాలముగ్గు సినిమాలో నటుడు రావు గోపాల్ రావు చెప్పిన డైలాగు నేటికీ సమాజంలో అక్కడక్కడ వినిపిస్తూనే ఉంటుంది ఈ డైలాగును ప్రేరణగా తీసుకున్నారేమో బద్వేలు అర్బన్ పోలీసులు కొంత కొత్తగా ఆలోచించారు. మండే ఎండలు ఉక్క పోత వేడి గాలులతో సతమతమవుతున్న స్టేషన్‌కు వచ్చే సందర్శకులకు ఉపశమనం కలిగించే పనిచేశారు. పోలీస్ స్టేషన్ భవనానికి ముందు వైపు బోదపాక నిర్మించి సందర్శకులు కూర్చునేందుకు చిన్నచిన్న సిమెంటు అరుగులను నిర్మించారు సాధారణంగా బద్వేలు అర్బన్ స్టేషన్‌కు వచ్చేవారు ఎప్పుడో 50 సంవత్సరాల క్రితం పోలీస్ స్టేషను సమీపంలో నిర్మించిన వేపచెట్టు కింద ఉన్న అరుగుపై కూర్చునేవారు అయితే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల ఆకు రాలిపోయి బండలు వేడెక్కడం వల్ల స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పట్టుమని పది నిమిషాలు కూర్చునేందుకు ఇబ్బందులు పడవలసి వచ్చేది అధికారుల రాక ఆలస్యమైతే స్టేషన్ బయట రోడ్డు పక్కన ఉన్న కూల్ డ్రింక్ షాపులలో టి అంగళ్లలో కాలం గడపవలసి వచ్చేది ఇటీవల పట్టణంలో ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరుకోవడంతో భానుడి ప్రతాపానికి భయపడి స్టేషన్ దగ్గర ఎక్కడ కూర్చోవాలో తెలియక ప్రజలు సతమతమయ్యేవారు. ఈ పరిస్థితిని గమనించిన అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ కొంత భిన్నంగా ఆలోచించి స్టేషన్ ముందున్న ఖాళీ స్థలంలో కర్రలపై బోధను పరచి పాక వంటి నిర్మాణం చేపట్టడం స్టేషన్కు వచ్చేవారికి ఎండ తీవ్రత తగలకుండా ఎంతసేపైనా ఎదురు చూడగలిగే సౌకర్యం లభించింది ప్రస్తుతం స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులే కాకుండా నలువైపుల నుంచి గాలి వస్తూ ప్రశాంతంగా కూర్చునేందుకు స్టేషన్ సిబ్బంది సైతం ఈ బోదపాక క్రింద ఉన్న అరుగులపై విశ్రాంతి తీసుకుంటున్నారు. కరెంటు పోయినప్పుడు ఉక్కపోతను తట్టుకోలేక బోధపాక కిందనే విశ్రాంతి తీసుకుంటున్నారు సాంప్రదాయబద్ధంగా ఉన్న ఈ పూరిపాక నిర్మాణంతో పోలీస్ స్టేషను కొత్త హంగు రావడమే కాకుండా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది ఈ అంశంపై అర్బన్ సీఐ యుగంధర్ ను అడగగా రానున్న రెండు నెలల్లో వేసవి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేసి ఈ పాకను నిర్మించినట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం నిర్మించిన ఈ పాకలో ఇసుక పోసి మట్టికుండల ను ఏర్పాటుచేసి లాగినీటి సౌకర్యం కల్పిస్తే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని స్టేషన్కు వచ్చిన వ్యక్తులు చెప్పుకుంటున్నారు

# డ్రగ్స్, అత్యాచారాలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలి

## జేబీఎన్‌పి నేత దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: డ్రగ్స్, అత్యాచారాలు, ఆత్మ హత్యలు లేని రాష్ట్రంగా ఏపిని తీర్చి దిద్దాలని జై భారత్ నేషనల్ పార్టీ (జేబీఎన్‌పి) పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వేంపల్లి మండలంలోని నందిపల్లె, తాళ్ళపల్లె, కత్తలూరు గ్రామాలలో రవిశంకర్ పర్యటించారు ప్రతి గ్రామంలో చిన్న పరిశ్రమను ఏర్పాటు చేయడం, మంచినీటి కొరత లేకుండా చూడాలని కోరారు రైతులకు ఉచితంగా పంటలకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయడం పంటలు నష్టపోయిన రైతులకు ఉచిత భీమాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన రోడ్లను వేయడం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి నిపుణులైన ఉపాధ్యాయులను నియమించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తమ జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ప్రచారం చేయడం జరుగుతోందని చెప్పారు మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు న్యాయం చేకూరుస్తామని చెప్పారు తమ పార్టీ గుర్తు టార్చి లైట్ పై తమ అమూల్యమైన ఓటు వేసి మిమ్మల్ని అసెంబ్లీ పంపించే బాధ్యత మీ పై ఉందని రవిశంకర్ తెలిపారు.

# బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు ఆద్వర్యంలో నగరంలోని కొత్త కలెక్టరేట్ దగ్గర ఉన్న బాబూ జగజ్జీవన్ రామ్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షు ఊటూకూరు వీరయ్య జిల్లా నాయకులు గన్నపాటి వెంకటరమణ ఎస్ పోగు రాజేష్ తత్వాలు మహనీయులకు నివాళులర్పించారు.

# రంజాన్ మాసం పురస్కరించుకొని నూతన దుస్తులు వితరణ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: 50 మంది దివ్యాంగుల కుటుంబాలకు నూతన దుస్తులు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేయడం జరిగింది కీ.శే. హైటెక్ గైబుసా జ్ఞాపకార్థం వారి కుమారుడు హైటెక్ ఫయాజ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రంజాన్ మాసంలో నూతన దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్ దివ్యాంగులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ భాషా, చెన్నకేశవరెడ్డి, వెంకటసుబ్బయ్య, హనుమంతు, అల్తాఫ్, భద్రుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ బెటాలియన్ నందు కమాండెంట్ పి.రవిశంకర్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని, స్వాతంత్ర సమరయోధుడిగా ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్పూర్తిదాయకమని, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప, పి.ఎస్.టి ప్రసాద్, జయప్రసాద్ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాయి




బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ సందరయ్య భవన్‌లో బాబు జగ్జీవన్ రాయి పలువురు ఘనంగా నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే శ్రీనివా సులు మాట్లాడుతూ బాపూజీగా పేరుగాంచిన బాబు జగ్జీవన్ రాయి గారు 116వ జయంతి ఈరోజు 5 ఏప్రిల్ 1908 జన్మించినాడు మహోన్నత వ్యక్తి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆయనకు 1991లో భారతదేశ పోస్టల్ వ్యవస్థలో పోస్టల్ స్టాంప్ ను భారత ప్రభుత్వం ఆయన ఫోటోతో విడుదల చేసింది సుదీర్ఘకాలం ఎంపీగా కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ఉప ప్రధానిగా 50 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి వ్యక్తి బీహార్‌కు చెందిన రాజకీయ నాయకుడు 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి బీహార్ శాసన సభకు అతి చిన్న వయసులో 1937లోనే ఎన్నికయ్యాడు 1946లో అతను జవ హర్‌లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్సులోనే మంత్రి అయ్యాడు కార్మిక శాఖామంత్రిగా రక్షణ శాఖా మంత్రిగా నీటిపారుదల శాఖ మంత్రిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసినటువంటి వ్యక్తి 1971లో ఇండో పాక్ యుద్ధంలో భారతదేశానికి రక్షణ మంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి దాని ఫలితంగా ప్రత్యేక బంగ్లాదేశ్ ఏర్పడడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్ రాయి 1977- 1979 భారత ఉప ప్రధానిగా పనిచేసినటువంటి వ్యక్తి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా గుర్తింపు పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నాగార్జున డివైఎఫ్ఐ పట్టణ ట్రెజరర్ అంజి చాందినీ,శ్వేత హరిత దేవీ సబ్బ రాయుడు గోపలయ్యే మున్సిపల్ నాయకులు శివ, శ్రీనివాసులు, నాయకులు రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా॥ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత నాయకులు, రిటైర్డ్ హెచ్ఎం ఆదినారాయణ, టీచర్ నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం ఆదినారాయణ మాట్లాడుతూ 1908వ సంవత్సరంలో బీహార్లో దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఉన్నత చదువులు చదివి, 1972లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగినప్పుడు భారతదేశ రక్షణ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. హరిత విప్లవం పితామహుడుగా పేరు గడించారు. 1972వ సంవత్సరంలో అసైన్మెంట్ యాక్ట్ చట్టం తెచ్చి దళితులకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని పంపిణీ చేసి ఆ భూమిని ఇతరులు కొనుగోలు చేయకుండా చట్టం చేసిన మహనీయుడుగా దళితుల హృదయాలలో నిలిచిపోయాడు. ఎమ్మా ర్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపాల్ మాదిగలు మాట్లాడుతూ దళితుల కోసం అనేక చట్టాలు తెచ్చి, కార్మికులకు ఎనిమిది గంటల పని దినములు కల్పించి, వారి సంక్షేమం కోసం చట్టాలు తెచ్చిన మహనీయుడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం, ఆశయాలను కొనసాగించే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ రిటైర్డ్ టీచర్ ఆదినారాయణ, టీచర్ నరసింహులు, ఎంఇఎఫ్ నాయకులు గంగాధర్, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చంద్ర, తనకల్లు మండలం దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు తోపు పారేసు, శ్రీరాములు, నరసింహులు, విజయ్‌కుమార్, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

# జహోకు ఘనస్వాగతం పలికిన పోతపోలు ప్రజలు



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి మండలం పోతబోలు పంచాయతీ లో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. గురువారం రాత్రి మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు షాజహాన్ భాషా సాధారంగా ఆహ్వా నించారు. అలాగే పలువురు టిడిపి పార్టీలో చేరారు. షాజహాన్ బాషా అధికా రంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో 20 తరగతి గదులను కట్టించారని, అలానే రోడ్లు, కాలువలు నిర్మించి, నీటి సమస్య లేకుండా ఆనాడు చేశారని గుర్తు చేశారు. ఈనాడు అభివృద్ధి జరగలేదని షాజహాన్ బాషా కు తెలియజే శారు. ఇప్పటికి పల్లెల్లో గుడిసెలు కనిపిస్తున్నాయిని వాటి స్థానంలో పక్కా ఇ ల్లు నిర్మిస్తామని షాజహాన్ బాషా హామీ ఇచ్చారు.ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పోతబోలు గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరిస్తామ న్నారు. అలాగే పంచాయతీలోని గ్రామాల్లో ప్రజాగళం ప్రదర్శన,ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అలాగే స్థానిక ప్యారనగర్‌లో గల మజీద్ నందు రంజాన్ మాసంలో చివరి శుక్రవారం నమాజులో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. టిడిపి,జనసేన,బిజెపి ప్రభుత్వం మాత్రమే రాష్ట్ర దేశ అభివృద్ధి,ప్రజల సంక్షేమం పరిశ్రమల ఏర్పాటు,ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తాయన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె మేజర్‌న్యూస్: శ్రీరామ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు శనివారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ శివ దినేష్ వెల్లడించారు. శివుని మాన్యం, నిమ్మకాయల మండి, ఐటిఐ, ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ నగర్ కాలనీ, ఫైర్ స్టేషన్, రాయచోటి బైపాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వికలాంగుల భూ పోరాటానికి సిద్ధం కండి : సిపిఐ పిలుపు




బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్‌లో సి.కొత్తపల్లి పొలంలో వందలాది ఎకరాలు కబ్జా జరిగిన పట్టినట్టు వ్యవహరిస్తున్న వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి. ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసిన గంటలోపే మాయం పట్టించుకోని రెవెన్యూ అధికారులు.బద్వేల్ పట్టణంలో ప్రతి వికలాంగుడికి ఇంటి స్థలం ఏర్పాటు చేయడం కోసం మరో భూ పోరాటం తప్పదని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుళ్ళపల్లి బాలు, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ మాట్లాడుతూ.. బద్వేల్ పట్టణంలో దాదాపు 1500 మంది వికలాంగులు ఇల్లు లేని నిరపెదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నేపథ్యంలో అధికారులు తొలగించారని వారికోసం మరో భూ పోరాటం తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు వేసుకుంటే అధికారులకు కడుపు మండుతుందని అదే భూకబ్జాదారులు స్థానిక ఎన్జీవో కాలనీలో కోట్లాది రూపాయలు విలువచేసిన స్థలాలు కబ్జా చేస్తుంటే చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. సి.కొత్తపల్లె పొలంలో వందలాది ఎకరాలు కబ్జా చేసి కంచెలు వేసి చెట్లు నాటుకుంటూ ఉంటే ఆ కంచెలకే ప్రభుత్వ బోర్డులు తొలగించి మమా అనిపించిన అధికారులు గంటలోపే ఆ బోర్డులు మాయం అయ్యాయని వారు విమర్శించారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం బోర్డులు మాయం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ యువజన నాయకులు అనిల్. రమణ. భరత్. సిపిఐ పట్టణ నాయకులు నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి.నారాయణ. ఏసన్న లక్ష్మణ్. డిహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షులు రమణ, వికలాంగుల అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక





ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం పత్తూరు పంచాయతీ డాంఖాన్ పల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం గంగి నాయుడు, గడ్డం రామచంద్ర, గడ్డం రాముడు, పెద్దపోతు పెద్ద నారాయణ, చీకటి శ్రీనివాసులు, మరియు నాగపట్నం గ్రామం పెద్దపోతు గంగి నాయుడు, పెద్దపోతు వెంకటరమణ, గంగి నాయుడు, మాచర్ల కృష్ణ వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాలు వారు మైదుకూరు నియోజవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. నాపై నమ్మకంతో ఈరోజు పార్టీలో చేరిన వారందరికీ ప్రముఖ స్థానం కల్పిస్తానని, నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేయాలని నేను రెండుసార్లు ఓడిపోయానని ఈసారి నాకు ఒక అవకాశం ఇవ్వండని కోరారు. అనంతరం ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో రాజోలి ఆనకట్ట పూర్తి చేస్తామని, షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యే ఏ ఒక్కటేనా పూర్తి చేశాడా అని భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా, బిజెపి ఇంచార్జి సుబ్బరాయుడు, మాజీ జడ్పిటిసి గోవింద్ రెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, నాగ శివారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నంద్యాల సుబ్బయ్య వీరయ్య, పుల్లయ్య నాయుడు, దాసరి శ్రీనివాసులు, రామసుబ్బయ్య, దాసరి వెంకటేశ్వర్లు, గోవిందు సుబ్బయ్య, బండి వెంకటేష్,, కమలాపురం ఫరూక్, కుర్తా భాస్కర్ రెడ్డి, దస్తగిరి బాబు, శివారెడ్డి,అచ్చుకట్ల జిలాన్, జండాల మహబూబ్ భాష, నాగార్జున, జానకి రామ్, పల్లె గంగాధర్, నాగేష్ నారాయణ అంకాల్ పిచ్చినాయుడు, షమీ, సుబ్బారెడ్డి, రమణ, మామిళ్ళ కృష్ణారెడ్డి,బుజ్జిరెడ్డి, రెడ్యం వెంకట రామిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్యం రవీంద్రారెడ్డి, సర్పంచ్ వెంకట సుబ్బయ్య,కిషోర్ రెడ్డి తదితర తెదేపానేతలు పాల్గొన్నారు.

# టిడిపిలో నిత్యకృషీవలుడు దొరస్వామి నాయుడు

మదనపల్లె,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో నిత్య కృషివలుడు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామి నాయుడు అని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబునిచ్చారు. దొరస్వామి నాయుడు. తెలుగు యువత నాయకులు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు,టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,బాలు స్వామి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుత్తికొండ త్యాగరాజు,రాజంపేట బెస్త సాధికార సమితి అధ్యక్షులు బొంబాయి దుర్గ,రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I, T Kareem Basha s/o. T Akram Basha R/o 11-3 Nehru Street have changing my wife's name in my passport as per education certificates to Karamala Abekaosar for all future purposes.

# తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి

**-సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం...**
**-పసుపుమయంగా మారిన బి. కొత్తకోట... జయహొ బీసీ సదస్సులో**
**తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి**





బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని తంబళ్లపల్లి ఉమ్మడి పార్టీల అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం జయహొ బీసీ క్లస్టర్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రాజకీయ సామాజిక ఆర్థిక ఎదుగుదల తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ప్రకటించిన 10 అంశాలతో కూడిన బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, పెన్షన్ రూ. 4వేలకు పెంచుతామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నేను మీ ముందుకు వచ్చానన్నారు. నన్ను ఆశీర్వదించండి, అండగా ఉంటానన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం బీసిల కొరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని అర్హులైన ప్రతి బీసీలకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ బీసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, బి.కొత్తకోట టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, నియోజ కవర్గం పోల్ మేనేజ్మెంట్ పరిశీలకులు కుడుం శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, నియోజ కవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెన్న కృష్ణ, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి మొటుక శివ, బి.కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, టీడీపీ నాయకులు రంజిత్, చాకన రాజా, రియాజ్ అలీ ఖాన్, శిల్పా అంజి, వంశీ, శీతోలపల్లి రెడ్డప్ప, ప్రసాద్, వెంకటరమణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అతికారి, సుగవాసి భేటీ

**పొత్తు ధర్మం పాటిద్దాం**
**సుగవాసి గెలుపు కోసం కృషి చేస్తాం**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సుగవాసి సుబ్రహ్మణ్యం ను పొత్తు ధర్మం పాటించి నియోజకవర్గ స్థాయిలో ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో సుగవాసి సుబ్రహ్మణ్యంను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అతి కారి దినేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీతో పాటు నడుస్తామని టిడిపి వేసే ప్రతి కమిటీలో జనసేన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన తెలియజేశారు. రాజంపేట జిల్లా కేంద్రం రాకపోవడానికి వైకాపా పార్టీ తీరని ద్రోహం చేసిందని, రాజంపేట నియోజకవర్గంలో అన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని, అభివృద్ధి లేదని వైకాపా పార్టీని ఎండ కడతామని, ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త దినేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య, ఎం నాగరాజా, పోలిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న బిడ్డను ఆశీర్వదించండి-వైయస్ షర్మిల రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో బస్సు యాత్ర లో భాగంగా శుక్రవారం పోరుమామిళ్ళకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ మనిషి అని కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రిగా పనిచేసి ఎందరికో మహానేత అయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ ప్రత్యేక హొదా సాధిస్తారు అన్నారు కానీ ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలు చేశారే తప్ప ప్రారంభించిన పాపాన పోలేదన్నారు. ఇవాళ వైఎస్ఆర్ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడం జరుగుతుందన్నారు బాబాయ్‌ని చంపిన హంతకుడిని మరల పార్లమెంటు సీట్‌ను ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. హంతకులను కాపాడడం ఎంతవరకు న్యాయమన్నారు, అలాగే హంతకులను మరల రెండోసారి చట్టసభల్లోకి పంపడం తగదన్నారు. హత్య రాజకీయాలు చేసే అవినాష్ రెడ్డిని, కాపాడే జగన్‌రెడ్డిని ఇద్దరిని ఓడించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే హత్య రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారే తప్ప రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. జగన్ బిజెపి దగ్గర ఒక ఒక బానిసలో ఉన్నారన్నారు. ఇవాళ వైయస్సార్ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడం జరుగుతుందని అలాగే బద్వేల్ నుంచి విజయజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే సునీత రెడ్డి మాట్లాడుతూ నాన్న యొక్క చివరి కోరిక షర్మిలను ఎంపి గా చేయాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఈ ఎన్నికలు వివేకాను చంపిన వాళ్లకు షర్మిల మధ్య పోటీ అన్నారు .అవినాష్ రెడ్డిని ప్రజలు తప్పక ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తులసిరెడ్డి, కడప జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిమ్స్ లో ఆరోగ్యశ్రీ దరఖాస్తు చేయకపోతే కార్డు గల్లంతు



కడప, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యానికి దీటుగా వైద్యం అందించాలనే లక్ష్యంతో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి నెలకొల్పిన రిమ్స్ హాస్పిటల్ లో రోజుకో వివాదం నెలకొంటుంది. ఇక వివరాల్లోకి వెళితే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలలో అత్యంత ప్రజాధరణ పొందిన పథకం ఏదైనా ఉందంటే అది ఒక ఆరోగ్యశ్రీ మాత్రమే. పేద ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్స్ లో అధునాతన వైద్యం చేయించుకునేందుకు వెసులుబాటు గా ఆనాటి దివం గత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు సైతం వర్తింపజేసింది. కాకపోతే ప్రజల అభీష్టం మేరకే ఏ పథకాలైనా అమలు చేయాలి. కానీ అందుకు విరుద్ధంగా కడప రిమ్స్ హాస్పిటల్ లో బలవంతంగా వార్డులోని పేషెంట్లను బెదిరిస్తూ ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వక పోతే మీ కార్డు రద్దు అయిపోతుందని కార్డు లేని వారితో వాట్సప్‌లో ఫొటోస్ పెట్టించుకుని కచ్చితంగా తమకు అందజేయాలని లేకుంటే రెండు రోజుల్లోగా మీ కార్డు రద్దు చేయబడుతుందని పేషెంట్లను భయపెడుతున్నారంటే దీనివల్ల ప్రజలకు మేలు చేయాలని తపన లేక తమ జేబులు నింపుకోవాలని ఆత్రమా ఏమో లోగుట్టు పెరుమాళ్ళ ఎరుక.

# కొత్తఇండ్లులో వైకాపా ఇంటింటా ఎన్నికల ప్రచారం

**హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, నరేష్‌కుమార్ రెడ్డి**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం కొత్తిండ్లు పంచాయతీ లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా, మాజీ జడ్పిటిసి భాస్కర్, కొత్తిండ్లు సర్పంచ్ షేక్ ఆసియా బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, స్థానిక యువనాయకులు ఇర్ఫాన్, కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్,కొత్తపల్లె కన్వీనర్ మహేష్ బాబు,నాయకులు రఘునాథ రెడ్డి, జగన్నాథ్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నిస్సార్ అహమ్మద్ అన్నారు.గత ఐదేళ్ళ సంక్షేమం అభివృద్ధిని చూసి వైఎస్ఆర్సిపి పార్టీ ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ లను ఆశీర్వదించాలని కోరారు. విద్య,వైద్యరంగంలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అని కావున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి అవినీతిరహిత పరిపాలనకుగాను ప్రజలు వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.విద్య వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వాలంటీర్లు,సచివాలయాల వ్యవస్థ ద్వారా బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన జన నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు.అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల గడపకు చేరాలంటే మళ్లీ జగనన్నకే అధికారం ఇవ్వాలని ప్రజలను కోరారు.వైసీపీ మాత్రమే సామాన్య బడుగు బలహీన వరాలకు మేలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఎంపిటిసి రఫీ, హరిబాబు, వార్డు మెంబర్ శేఖర్, రవి, రమణతోపాటు వైకాపా నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని అంతమొందించాలి

## నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

గాలివీడు, మేజర్‌న్యూస్ : గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగించిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఇలాంటి అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని అందరూ కలిసికట్టుగా అంతమందించాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆయన గురువారం మండలంలోని చీమల చెరువుపల్లి పంచాయతీలో కమల మారిలో పర్యటించారు అనంతరం కమలామారిలోని టీడీపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, దివాకర్ రెడ్డి ఇచ్చిన విందు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు వారి అరాచకాలతో టిడిపి కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నాయకులు అంతకు రెండింతలు తగిన ఫలితం అనుభవిస్తారని తెలిపారు. ఈసారి మనం అధికారంలోకి వస్తున్నామని వచ్చిన వెంటనే కార్యకర్తలకు వంద శాతం అధికారాలు ఇస్తామని మీ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుంచి 40 రోజులు కష్టపడి పనిచేసి ఆయా బూతులలో మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు .వైసిపి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగల్లు ప్రాజెక్టు నుంచి అన్ని గ్రామాలకు సాగునీటితో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.



**సిసిపల్లి గ్రామంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరిక :**

మండలంలోని చీమలచెరువు పల్లె పంచాయతీలోని కడపవాండ్లపల్లి, ఎర్రదొడ్డిపల్లి, కొప్పుల వాండ్లపల్లి ,రెడ్డివారి పల్లి , కమలామర్రి ల నుండి పలువు రు వైసిపి నుంచి టిడిపిలోకి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో తాము తీవ్ర అన్యాయానికి గురయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టీడీపి నాయకులు,ఆయా గ్రామాల టీడీపి నాయకులూ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీకి రాజకీయ రంగు పులమొద్దు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలం సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి పండగోల మణి అధ్యక్షతన శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ. సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సహాయ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ మాట్లాడుతూ పెన్షన్ దారులను మీ రాజకీయ స్వార్థం కోసం బలి చేయొద్దని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది ఉన్నప్పటికీ మీ యొక్క స్వార్థ రాజకీయాల కోసం వికలాంగు వితంతు,వృద్యాప పింఛన్ దారులను 42 డిగ్రీలు మలమల మండుతున్న ఎండల్లో సచివాలయాలు చుట్టూ తిప్పుకుంటూ సకాలంలో పెన్షన్ ఇవ్వకుండా వడదెబ్బకు పెన్షన్ దారులను వడదెబ్బకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పెన్షన్ దారులకు డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడంతో సిబ్బంది వాయిదాల పద్ధతిలో తిప్పుకోవడంతో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు,వితంతు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు పాటించక పోవడంతో పెన్షన్ దారులను సచివాలయాల చుట్టూ తిప్పుకోవడంతో 80 సంవత్సరాలు వయసు కలిగిన వారికి వడదెబ్బకు గురవుతారని ఇది చాలాబాధాకరమన్నారు. ఇప్పటికైనా మీ స్వార్థ కుళ్ళు రాజకీయాలు మానుకొని మండలంలో ప్రతి పంచాయతీకి ఒక సచివాలయం ఉంది ఆ సచివాలయంలో ఉన్న సిబ్బంది కూడా ఉన్నారు వాళ్ళ ద్వారా ప్రతి ఇంటికి పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు మీద ఈ ప్రభుత్వం నింద మోపడం అనేది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ఏ ప్రభుత్వం వచ్చినా వాలంటీర్లకు సమాన పనికి సమాన వేతనం 25000 ఇవ్వాలని ఆయన రాబోయే ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో పండు గోల మణి మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# బాబు జగజీవన్ రామ్ 116జయంతి ఉత్సవాలు

బద్వేలు మేజర్ న్యూస్: శుక్రవారం బద్వేలు పట్టణంలో బాబూ జగజ్జీవన్ రాం 116వ జయంతి ఉత్సవ కార్యక్రమం బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యాన పూలే ఆశయ సాధన సమితి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి, ఆవాజ్ కమిటి మరియు ఆర్య వైశ్య, ప్రజాసంఘాలు ముఖ్య అతిథులుగా హాజరై బాబూ జగజ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు,పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేలు గురుమూర్తి, బద్వేలు పట్టణ ఆవాస్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఎ సత్తార్ హాజరైనారు. యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ రాజకీయంలో ఓటమి లేని వీరుడని ఎన్నో కేంద్ర మంత్రి పదవులు,ఉప ప్రధానిగా భారతదేశానికి సేవ చేసినటువంటి దళిత జాతీయ నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని ప్రశంసించారు.ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు ఆయనకు నివాళులర్పించుకొనడం హర్షణీయమన్నారు.కె.వి సుబ్బారావు మాట్లాడుతూ మహనీయులు అన్ని వర్గాల ప్రజలకు సమ సమాజస్థాపనకు,దేశాభివృద్ధికీ కృషి చేసినటువంటి మహనీయుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు. పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రాతృత్వం కొరకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు.జాతీయ నాయకుల సంఘసంస్కర్తలను కులాలకు పరిమితం చేయకుండా వారి జయంతులను,వర్ధంతులను కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈరోజు బద్వేలులో బాబూ జగజ్జీవన్ రాం జయంతి జరుపుకొని క్రొత్త సాంప్రదాయానికి నాంది పలకడం ఆనందదాయకం అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ప్రధాన కార్యదర్శి తలారి రత్నం మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ అనగారిన



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,కుల నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడు అన్నారు.ఆయన ఆశయాల సాధనకు అందరం కృషిచేయాలని పిలపునిచ్చారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులను బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధన సమితి ప్రధాన కార్యదర్శి తలారి రత్నం 12 మంది ప్రజాసంఘాల నాయకులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నాయకులు సి.వి. నాగేశ్వరరావు,బాబూ జగజ్జీవన్ రాం ఆశయ సాధన సమితి అధ్యక్ష కోశాధికార ఓబయ్య గొడుగునూరు రాజేంద్ర ప్రసాద్,పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు పిచ్చయ్య,దళిత నాయకులు ఓ.ఎస్.వి ప్రసాద్,పి.రమణ, మురళి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్,ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎ.సత్తార్ షేక్ అన్వర్ భాష,బీసీ చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బీ.సీ.రమణ, జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.రామసుబ్బయ్య యాదవ్,జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,పట్టణ బీసీ నాయకులు ఎస్.ఎన్ సుబ్బరాయుడు, వడ్డమాను వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సరెండర్ లీవ్ బకాయిల సంగతేంటి...!

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్



బద్వేలు మేజర్‌న్యూస్: ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ బకాయిల చెల్లింపులు సరే, సరెండర్ లీవ్ బకాయిల సంగతేంటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం సాయంత్రం బద్వేలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయల అన్ని రకాల బకాయిలలో 5500 కోట్ల రూపాయల బకాయిలను మార్చి ఆఖరిలోగా చెల్లిస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.హామీ మేరకు ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ బకాయిలను కొంతమేరకు చెల్లించిందని, అయితే ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.సరెండర్ లీవ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించలేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపులలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమను కనపరుస్తున్నదన్నారు. డి.ఏ,పిఆర్సీ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు ఉద్యోగుల పక్షపాతిగా ప్రకటించుకునే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.జేఏసీ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సరెండర్ లీవ్ బకాయిలతో పాటు, డి.ఏ,పిఆర్సీ బకాయిలను తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ గోపవరం మండల అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్ పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 394 ఫిర్యాదులు అందగా.. 388 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 05-04-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 394 ఫిర్యాదులు అందగా.. 388 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 6 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 77 ఫిర్యాదులు అందగా.. 75 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 2 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 47 ఫిర్యాదులు అందగా.. 47 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 7 ఫిర్యాదులు అందగా.. 7 పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి.1950) ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్ లోవుంది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 205 ఫిర్యాదులు అందగా 203 పరిష్కరించడం జరిగింది. 2 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. సోసియల్ మీడియా ద్వారా 38 ఫిర్యాదులు అందగా... 38 పరిష్కరించడం జరిగింది. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 9 ఫిర్యాదులు అందగా.. 9 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఆఫ్ లైన్ ద్వారా 6 ఫిర్యాదులు అందగా.. 5 పరిష్కారమయ్యాయి. 1 ప్రోగ్రెస్ లో ఉంది. సి.విజిల్ ద్వారా మొత్తం 183 కేసులు నమోదు కాగా అందులో 94 నిజనిర్ధారణ కాగా, 89 నిరాధారమైనవిగా గుర్తించడమైనది. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (05-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.1,98,37,670 ల మేర నగదు, రూ.1,36,08,925 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 596 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

## చిట్వేల్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



చిట్వేలి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సముదాయంలో అనగారిన వర్గాల ఆశాజ్యోతి రాజకీయాల్లో సంచలనం రేపిన వ్యక్తి భారతదేశం ఉప ప్రధానమంత్రి రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా వ్యవసాయ శాఖ మంత్రిగా కరువు నివారణ చర్యలు చేపట్టి హారతి విప్లవాని ప్రోత్సహించిన వ్యక్తి స్వతంత్ర ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెల్లిన వ్యక్తి అంతటి గొప్ప వ్యక్తికి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు కేంద్ర మంత్రివర్గంలో రైల్వే శాఖ మంత్రిగా కూడా పనిచేసే రైల్వే శాఖలో విప్లవాత్మమైన సంస్కరణలో ప్రవేశపెట్టి ఆరాధ్యుడైనాడు గాంధీజీ సిద్ధాంతాలకు ప్రభావితుడై 1936లో రాజకీయాలు ప్రవహించారు భారత రాజకీయాలు చురుకుగా పాల్గొని దేశ సేవకు అంకితమయ్యారు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయి జైలు జీవితం కూడా గడపడం జరిగింది కేంద్రం మంత్రివర్గంలో చేరిన మొట్టమొదటి దళిత మంత్రి కార్మిక శాఖ చేపట్టారు రాష్ట్ర ఉద్యోగులకు కార్మికులు జీవితాల్లో జీవితాలకు భరోసా కల్పించాడు వ్యవసాయ శాఖ మంత్రిగా కరువు నివారణ చర్యలు చేపట్టి హరిత విప్లవాన్ని ప్రోత్సహించారు రాజ్యాంగ సభ్యుడిగా అన్నగారిన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టిన గొప్ప మేధావి 75 సంవత్సరాలు వయసులోని లోక్సభ సభ్యుడుగా ఉండగా సభ్యుడిగా ఉండగాన 1986లో జూలై నెల ఆరో తేదీన కనుమూశారు ఈ కార్యక్రమంలో చిట్వేలి మండలం హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు ఏం జనార్ధన జనరల్ సెక్రెటరీ రాము వర్కింగ్ ప్రెసిడెంట్ హజరత్ రెడ్డి పాత్రికేయులు నాగరాజు కాకి శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు

## కలసపాడు లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కలసపాడు, మేజర్‌న్యూస్: భారతదేశ మాజీ ఉప ముఖ్యమంత్రి బాబు జగ్జీవన్ రామ్ దళిత బహుజనుల కోసం చేసిన పోరాటం మరువలేనిదని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓపిగాండ్ల ఓబయ్య పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలసపాడులోని బాస్ సొసైటీ కార్యాలయం నందు జగజీవన్ రామ్ 167వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతజాతి యావత్తు కొనియాడదగిన మహోన్నతుడైనటువంటి జగజీవన్ రామ్ ప్రతి దళితుని గుండెల్లో పూజారుడుగా ఉన్నాడని ఆయన ఆశయాలే మాన దళిత బడుగు బలహీన వర్గాలకు వరాలుగా మిగిలాయని ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో బా సొసైటీ అధ్యక్షుడు యోహాను ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక పోరుమామిళ్ల మండల కార్యదర్శి లక్కినేని ఆనంద్ సిపిఐ బి కోడూరు మండల కార్యదర్శి వై ప్రసాదరావు నియోజకవర్గ సలహాదారులు తగిలి పెద్ద గురవయ్య మద్దూరి యేసయ్య మండల కోఆర్డినేటర్ కె శేఖర్ బాబు నియోజకవర్గ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లండన్ కిడ్స్ ప్రీ స్కూల్ మొదటి వార్షికోత్సవ సంబరాలు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :స్థానిక పట్టణంలోని ఎర్రగుంట్ల బైపాస్ రోడ్ లో సాయి రాజేశ్వరి కాలనీలో లండన్ కిండ్స్ యుకె కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చైన్ వారి మొదటి వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం స్కూల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన సాంస్కృతక కార్యక్రమాలలో చిన్న పిల్లలు ఆనందం తో డాన్స్లు చేశారు.ప్రీ స్కూల్ పిల్లలకు గేమ్స్ నిర్వహించి డిప్లమో సిర్టిఫికెట్ లు, ఫ్రైజులు అంద జేశారు. ఈ ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉప్పల లక్ష్మీ శ్రావణి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



పీలేరు, మేజర్‌న్యూస్: భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో అంబేద్కర్ కూడలి నందు భారతీయ అంబేద్కర్ సేన, మాల మహానాడు నాయకులు సంయుక్తంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే స్థాయికి చేరుకున్న బాబు జగ్జీవన్ రావ్ జీవితం స్ఫూర్తిదాయకమని వీరు కొనియాడారు. బాబు జగ్జీవన్ రావ్ ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధికమించి ఉన్నత స్థానాలకు చేరి, దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వతంత్ర భారతవాణి నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు ఆయన సేవలు అందించారని, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా చేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడారని అదేవిధంగా 1971 వ సంవత్సరంలో భారత్ -పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి దేశానికి విజయం అందించడంలో ఆయన చేసిన కృషి గర్వించదగ్గ విషయమని, వీరు అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేద ప్రజల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్టం రూపంలో అమలు కావడానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన కృషి వెలకట్టలేని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు నగరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఎర్రబెల్లి మల్లికార్జున, హరినాథ్, ముల్లంగి గురవయ్య, బేతపూరి శ్రీనివాసులు, ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం - కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు సురేష్ చిరస్మరణీయమని, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశానికి బాబు జగ్జీవన్ రామ్ మహోన్నతమైన సేవ చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 05-04-1908లో జన్మించి 06-07-1986లో మరణించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడితే ఆయనకి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. 1971లో భారతదేశానికి మరియు పాకిస్తాన్ కి మధ్య జరిగిన యుద్ధ సమయంలో బాబు జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం పట్ల అదే స్ఫూర్తిని జిల్లా ప్రజలందరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సేన్ మరియు వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్ :పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లో "బాబు జగ్జీవన్ రామ్ జయంతి" వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యా ర్థులు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధిం చారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు మరియు కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జీవితచరిత్ర గురించి సవివరంగా వివ రించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్ మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి



వీరవల్లి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించిన జగ్జీవన్ రామ్ దళిత కుటుంబం లో జన్మించి అనాటి సమాజపు అవమానాలను చూశా రన్నారు. గాంధీ పిలుపునకు స్పందించి 1930లో సత్యాగ్ర హెూద్యమంలో పాల్గొన్నారని, 27 ఏళ్ల వయసులో బీహార్ శాసన మండలి సభ్యుల య్యారని, 1946లో నెహ్రూ మంత్రి వర్గంలో చేరి అతి పిన్న వయస్కుడైన మంత్రిగా పేరొందారన్నారు. కేంద్ర రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ, రవాణా, తంతి తపాలా, రైల్వే శాఖ మంత్రిగా సేవ చేసి దేశ అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. 1977-79 మధ్యకాలంలో భారత ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారన్నారు.

## కశెట్టి హై స్కూల్ మాజీ ప్రధానోపాధ్యాయుడు కే సుబ్రహ్మణ్య ఆచారి మృతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక కశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య హై స్కూల్ మాజీ ప్రధానోపాధ్యాయుడు కే.సుబ్రహ్మణ్యం ఆచారి(84) శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు కర్నూల్ లో మృతి చెందారు. కొంతకాలంగా మధుమేహ వ్యాధితో బాధపడుతున్న ఆయన తన కుమార్తె వద్ద అనారోగ్యంతో బాధ పడు చికిత్స పొందు తూన్నారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. 1940 సంవత్సరంలో జన్మించిన ఆయన విద్యారంగంలో బి ఎస్ సి, బిఇ డి, ఎం ఏ తెలుగు, ఇంగ్లీషు,హిందీ, డిప్లమా ఇన్ సిందీ డిగ్రీ లను సాధించాడు. కాశెట్టి హై స్కూల్ లో ఉపాధ్యాయుడుగా చేరిన ఆయన ప్రధాన ఉపాధ్యా యుడుగా 1998లో ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును పొందారు. మీరు ఉత్తమ సంఘ సేవకులు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడుగాను, కోపరేటివ్ ధర్మకర్త గాను, కడప జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడిగాను సాహిత్య కళాభారతి సంస్థ అధ్యక్షుడిగాను పనిచేశారు. శ్రీ రమణ మహర్షి హై స్కూల్ కరెస్పాండెంట్ గా చాలా కాలం బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం 2016 వరకు బియిడ్ కా లేజీ అధ్యాపకుడిగా పనిచేశారు. ఆచారి కాలనీలో వీరబ్రహ్మేంద్ర స్వామి నిర్మాణానికి కృషి చేశారు. బీసీ చైతన్య సమాఖ్య కార్యవర్గ సభ్యుడిగా కొనసా గుతున్నారు. వీరి మృతి పట్ల కడప జిల్లా రచయితల సంఘం జింకా సుబ్రహ్మణ్యం, వారి మేనల్లుడు గురు బ్రహ్మం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.